Publications of The Telugu Literary Society,
Vizianugrum. No 3.

TALES OF TATACHARLU

BY

C. P. BROWN

Editor:—

G. V. APPAROW, B. A., F. M. U.
Author of 'Kanyasulkamu'

MADRAS:
V. RAMASWAMY SASTRULU & SONS
192, Esplanade.

1916

PUBLISHERS' NOTE

WHILE still the stories that make up this little volume were editing, the much lamented death occured of the Editor, Mr. G. V. Apparow Pantulu, B. A., F. M. U., which, added to the dislocation brought about by the present European War, made considerable delay inevitable in republishing it.

As will be seen by the reader, the stories were written in a style that was given the name "colloquial" by the late Mr. C. P. Brown, the wellknown lexicographer who first collected and edited them. The epithet "colloquial" is preferred now too, since in recent times has sprung a movement towards approximating the written and the spoken styles and this modified form is generally known as "modern" Telugu. The style of this book is to be differentiated from the "modern" Telugu, if not by form, certainly by the fact that it was written with no propagandist intention and much before the birth of the latter. Thus any suspicion on the part of the modern upholders of the "classical" style in Telugu in recommending or using the book becomes unjust while to those that are enthusiastic about "language reform" this may provide a fine illustration; and the certain charm that goes with all simple and unadorned narration that characterises this beautiful collection deserves the attention of all students of Telugu literature. In republishing this remarkable little book, it may, therefore, be not out of place, to express the hope that it will be well received and widely read.

TONDIARPET,
MADRAS.
1st December, 1916.

V. R. SASTRULU & SONS.

AUTHOR'S PREFACE

THE following tales were recited to me by Tatacharlu, a learned Brahmin (a native of Nellore) who died in my employ in the year 1843. Tatacharlu uses a style free from pedantry: his tales were written down from his dictation: and furnish good models of the colloquial Telugu. Several turn upon points of Sanscrit learning.

I have inserted a record of a part of the Life of Hyder Ali: this has appeared in English in my Biography of that ruler. I have also added a few narratives from other sources.

These tales may supersede the prose abridgements, which are still read under the names of Pancha Tantra, and Tales of Vicramarca. These two are excellent compositions: but the abridgements are written in a pedantic style different from the Telugu in daily use.

CHARLES PHILIP BROWN,

MADRAS.

17th April, 1855.

CONTENTS.

	Page
Death inflicted for Coughing	1
Death of Children by Fire	1
Report of a Defeat	3
Fate judged by common Repute	4
He who caused a Quarrel at his own Funeral ...	5
Murder of a Woman by a Carter	7
Loss incurred by Avarice	9
The Goblin and the Brahmin	12
Wealth gained from Robbers	16
The terrible Buffalo	21
The sage at the Sacrifice	25
The Pariah's Donation	30
The Nabob tricked by the Brahmin... ...	35
The Elephant slain by the Nabob	38
The Haunted Grove	44
History of Halim Khan. This is an incident in the Life of Hyder: and is translated and printed in the Memoirs of Hyder lately printed ...	55
Woman's Wit	70
On a verse in Bhoja Chaitra: a Story of pedantry and ignorance	82
The Tambulam eaten on the Fast day ...	85
The Tale of the Cigar	87
On Flattery	88
The Coin rejected by the Nabob	89
A clever Quotation	92
The Catalogue of Fools	93
Shaving for Charity	94
The undecisive Decision	96
Description of the Hurricane which happened at Madras in May, 1851	98

Many other tales were ready for publication: but the loss of health has caused the Compiler to return to England.

MADRAS. }
April, 1855. }

C. P. BROWN.

విషయసూచిక.

విషయము.		పుట.
ముసలిదాన్ని చంపినకథ.	...	1
నిప్పు తగిలి పిల్లకాయలు చచ్చినకథ.	...	,,
పామాంజి కాళమనాయుడు ఓడిపోయినకథ.	...	3
మనిషియొక్క సద్గతి దుర్గతి తెలిసేకథ.	...	4
చీవర గ్రామణి వుండీ చెరిపి చచ్చి చెరిపినకథ.	...	5
బండివాడు ఆడమనిషిని చంప దలచినకథ.	...	7
‘‘ఆధికాళ మొదలుచెయుచును’’ అనడమును గుఱించినకథ.		9
దయ్యమునకు వెరచిన బ్రాహ్మణునికథ.	...	12
దుగ్గిశెట్టి కొడుకుల కథ.	...	16
దున్నపోతు కథ.	...	21
గ్రామశక్తికి పొంగలిపెట్టిన కథ.	...	25
బ్రాహ్మడికి మాన్యము యిచ్చినవాడేనా మాలవాండు అనేకథ.		30
వాలాజాపేట రాయజీ మసీదు కథ.	...	35
సత్యపూర్ణాచార్యులయేనుగను, నవాబుకొడుకు చంపించినకథ.		38
దేవరమాకుల కథ.	...	4[illegible]
హాలీంఖాన్ మోసపోయిన కథ.	...	55
స్త్రీ చమత్కార కథ.	...	70
‘‘గిరిన్నయూరే’’ అనే శ్లోకమునుగుఱించినకథ.		82
ఏకాదశితాంబూలపు కథ.	...	85

వాగమట్టు కథ. ... 87
సంభాషణ సరసము. ... 88
నవాబు రూపాయిల కథ. ... 89
సమయస్ఫూర్తిగా చెప్పినవాక్యమును గురించినకథ. ... 92
వెర్రివాండ్లపట్టీకథ. ... 93
ధర్మానికి క్షౌరముచేసికొన్న సన్యాసికథ. ... 94

చిల్లరకథలు - కృష్ణమాచార్యులుచెప్పినవి.

ఉభయులకు జయములని తీర్పునుగురించిన కథ.... 96
గాలివాన ... 98

NOTICE REGARDING TATACHARI.

నెల్లూరి దేశస్థుడైన తాతాచార్యులు కావ్యతర్క-వ్యాకరణములయందు నిండా ప్రవీణతగలవాడు. యితను ప్లవనామ సంవత్సరమునకు సరి అయిన ౧౮౪౧-౨ సం॥ లో చెన్నపట్నములోవుండే, సి. పి. బ్రౌన్ దొరగారివద్దికి వచ్చి, తాను బ్రతికివుండిన పరియంతరము ఆయనవద్ద కొలువులోవుండినాడు. యీ తాతాచార్యులు నిండాపెద్దమనిషి సరసుడు గనుక సంభాషణలో సమయోచితమైన చిత్రచిత్ర కథలు చెప్పుతూ వచ్చినాడు ఆ కథలు క్రమముగా వొక గ్రంథముగా వ్రాయించి వాటితోకూడా వేరేకొన్నికథలు చేర్చి వొక గ్రంథముగా అచ్చువేయడమైనది.

C. P. BROWN.

తాతాచార్యుల కథలు.

POPULAR TELUGU TALES.

ముసలిదాన్ని చంపినకథ.

ఒకసత్రమువాకిట నొకపఠాణితురకవాడు ఒక నాటిరాత్రి దిగియుండగా, ఆ తిన్నెమీదనే యొక తట్టు నొకముసలిది యూరికె దగ్గుతూ యుండెను. ఈతురకవాడికి అది దగ్గడము నిండా అసహ్యముగా నుండినందున, ఓ ముసలిదానా! ఇకను దగ్గబాకు అన్నాడు. అది మళ్లిన్నీ దగ్గినది. వద్దంటే మళ్లీ దగ్గుతావా? ఇకను దగ్గితే నిన్ను చంపుతానన్నాడు. అది వీడిమాటలకు భయపడి దగ్గును అణిచితే అణగక, మళ్లీ దగ్గువచ్చి దగ్గినది. ఆ వెంటనే ఆ తురక వాడు కత్తిదూసుకొని దాన్ని ఒకదెబ్బన నరికివేసెను.

నిప్పు తగిలి పిల్లకాయలు చచ్చినకథ.

గుంటూరు జిల్లాలోచేరిన గుజ్జనగుళ్ల అనేగ్రామములో, చిలకా కోటప్ప అనే బ్రాహ్మణుడికి ముగ్గురు కుమాళ్లు. వాండ్లు ఆరు యేండ్లూ నాలుగు యేండ్లు

రెండుయేండ్ల బాలులై ఉండగా, ఒకనాటిదినమందు అతడు తనభార్యతో కూడా చేనికి పోతూ, బిడ్డలను తన అత్తకు ఒప్పగించిపోయెను. ఆమె కొంతసేపటికి బిడ్డలకు చద్ది అన్నమువడ్డించి, చేనికి పోయినవాండ్లకు వేణ్ణీళ్లకుగాను పొయిరాజవేసి, వేణ్ణీళ్లుపెట్టి, బిడ్డలను ఇంట్లో ఒంటరిగా విడిచిపెట్టిపోతే, దొడ్లో బావివున్నందున, పిల్లకాయలు బావిలో పడుదురనే భీతిచేత, దొడ్డికి తడికె బిర్రుగా బిగించి, తలవాకిటి తలుపుయొక్క గొళ్లెం వీథితట్టు వేసుకొని, ఆ వూరికి కోసెడుదూరాన ఉండే మంచినీళ్లబావికిపోగా, యిల్లు తగులుకొన్నది.

అప్పట్లో యింట్లో యీ ముగ్గురు బాలులున్ను ఒక ఆవున్ను పెయ్య దూడానున్ను ఉండగా, యీ పెద్దచిన్నవాడు నాలుగుయేండ్లవాణ్ని చేతపట్టుకొని, రెండుయేండ్లవాణ్ని చంకనుపెట్టుకొని, యిల్లంతా పాకులాడుతూ, తడికెవద్దికిపోయి తోస్తే, తడికె రాలేదు. బయిటితలుపుకాడికివచ్చి తెరవబోతే, బయిట చిలుకువేసియున్నది. ఆ పిమ్మట ఒకరిని ఒకరు కౌగలించుకొని, తలుపువద్దనుండగా, యిల్లు అంతా తగులుకొని, ఆ ముగ్గురు బిడ్డలుమాత్రమే కాకుండా, ఆ

ఆవు, పెయ్య, యింట్లోనుండే సొత్తు, ఇవి అంతా కాలిపోయినవి. అంతట వాండ్లతండ్రికి చేనిలోవర్త మానము తెలిసి, ఆయన వచ్చేటప్పటికి, యిల్లంతా మండుతూ ఉండెను. అప్పుడు ఆయన వాకిటితలుపు కొడిమె యెత్తి చూచేవరకు, ముగ్గురుబిడ్డలు మాడి పడివుండిరి.

పామాంజి కాళమనాయుడు ఓడిపోయినకథ

పామాంజి కాళమనాయుడు వెలుగోటి యాచమ నాయుడిమీద దండుయెత్తివచ్చెను. ఈ సమాచా రము యాచమనాయుడు విని, తనఫౌజును యెదు రుగా పంపించెను. ఈ ఉభయసేనలకు ప్రబలమైన యుద్ధము జరిగినది. ఈ పామాంజి వారిదండుతో కూడా కోమటి రాముడు అనేవాడు అంగటి సరు కులు అమ్మే నిమిత్తము పోయి ఉండెను. ఆ ప్రబల యుద్ధములో యీ పామాంజివారి దండును వెలు గోటివారు ఛిన్నాభిన్నము చేసి తరుముకొని రాగా అది చూచి యీ కోమటి భయపడి, తన అంగడి విడిచి ముందుగా పరుగెత్తి ఊరికి వచ్చెను.

ఆ పామాంజి కాళమనాయుడు దండులో యుద్ధ సమాచారము యేమిన్ని తెలియక, యెదురు చూ

స్తూవుండి, ముందుగా పరుగెత్తి వచ్చేయిఆకోమటిని పిలిపించి దంటులో ఏమి సమాచారము అని అడుగగా, ఆకోమటి మనవారు అపజయమును పొందినా రన్నమాట చెప్పితే, తన్ను శిక్ష చేయించునేమో నని భయపడి, యోచన చేసి, అయ్యా! మనవారిపరుగు వారు ఎంత మాత్రమున్ను పట్టలేక పోయినారని చమత్కారముగా చెప్పి వెళ్లిపోయెను.

—

మనిషియొక్క సద్గతి దుర్గతి తెలిసేకథ.

ఒక భోగముదాని యింట్లో మహాపండితుడైన ఒక బ్రాహ్మణుడు కూర్చుండి మాట్లాడుతూ వుండగా, వీధిలో నొక పీనుగను ఎత్తుకొని పోతూ వుండేచప్పుడు విని, అది తనభోనగత్తెను పిలిచి, ఆ పొయ్యేపీనుగ స్వర్గమునకు పొయ్యేటిదా? లేక నరకమునకు పొయ్యేటిదా? చూచి రమ్మనెను. ఆ భోనకత్తె వాకిటికి పోయి చూచి వచ్చి, అమ్మా అది స్వర్గమునకు పొయ్యేపీనుగ అనెను.

ఈ మాటలు వింటూ వుండిన ఆపండితుడు ఆశ్చర్యపడి, నేను బ్రాహ్మణుండను; మరిన్ని పండితుండను; యిటువంటినాకు ఆపీనుగగతి యెట్టిదో

యెంతమాత్రమున్ను తెలియలేదు;ఈ భోగముదాని దాసి వాకిట పోయి చూచినమాత్రముచేతనే, ఆ పీనుగ స్వర్గమునకు పొయ్యేటిది అని యెట్లా తెలుసు కొన్నదో అని మనస్సున కొంతసేపు ఆలోచించి, ఆభోగముదాన్ని స్వర్గమునకు పొయ్యేసంగతి దానికి యెట్లా తెలిశెనని అడగడమునకు సంకోచించినప్పటి కిన్ని, అడిగితేనే గాని, యీ సందేహము నివారణము కాదని, తుదకు తెంపు చేసి, ఆభోగముదాన్ని అడిగెను.

అందుకు అది అయ్యా! యిదేమి అతిశయము? వాకిట పోతే యేపీనుగను చూచి, అయ్యో పుణ్యాత్ముఁడు చనిపోయినాడా? అని నలుగురు అంటారో ఆపీనుగ స్వర్గమునకు పోను. యే పీనుగనుచూచి, పాపిష్టి ముండాకొడుకు చచ్చినాడా? అని నలుగురు అంటారో, ఆ పీనుగ సిద్ధముగా నరకమునకు పోను అని చెప్పినది.

చీవర గ్రామణి వుండి చెరిపి చచ్చి చెరిపినకథ.

కంచిదగ్గర నుండే చీవరములో ఉండిన యొక గ్రామణి తాను జీవవంతుడై యున్న కాలములో కడమకాపులను తల యెత్తనివ్వక తాను గ్రామ

ప్రవర్తనము చేస్తూ, ఊరిని కొట్టి దోచి, తననోట వేసుకొని, కడమకాపులను నానాకడగండ్ల పెట్టుతూ వచ్చినాఁడు. తుదకు, వాడికి అవసానకాలములో, వాఁడు యెంత దుష్టుఁడైనా, "మరణాంతాని వైరాణి" యని, చచ్చేవాడిమీాద యెందుకు విరోధమని, కాపులు కరణాలు అందరున్ను వాణ్ని విచారించ వచ్చిరి. ఆ గ్రామణి మునుపటివలె వాండ్లతో విస్తారములుగా మాట్లాడకుండా, బహువినయముగా మాట్లాడి, నిండా సన్మానమున్ను చేసి, నాకు ఒకకోరికె వున్నది; ఆ కోరికెను మీారు నెరవేర్చవలెనని నిండా నమ్రతగా చెప్పుకొన్నందుకు, వారున్ను విశ్వాసముగా అది యేమని అడిగేటప్పటికి, వూరికి యీాశాన్యభాగమందు చిన్నకొండపక్కన వొకస్థలమును వుద్దేశించి చెప్పి, అక్కడ నన్నుదహనము చేయవలెనని కోరుకొన్నాఁడు.

అందుకు వారు యిది యెంత కార్యము? అట్లాగే జరిగిస్తామని చెప్పిరి. మరీ నాలుగుదినములకు వాఁడు చావగానే, ఆశవమును తీసుకొని పోయి, వాఁడు చెప్పినస్థలమందు చితి పేర్చి, దానిమీాద పెట్టిరి. ఈ సంగతి ఆ సమీాపగ్రామస్థులు విని,

తమపొలిమేరతో చేరినభూమిలో పరాయి గ్రామస్థులు శవమును తగలపెట్టితే, ఆభూమి వారికి అనుభవమై పోతున్నది. గనుక, ఆ పీనుగను అక్కడతగలపెట్టనివ్వగాదని, మాలా మాదిగెను యిన్నూటిదాకా గుంపు చేర్చుకొని వచ్చి వుభయులకు అఘోరమైనజగడమై, వీరితట్టు పదిమంది వారితట్టు పదిమంది చచ్చి, యీభూమి మాదంటే మాదని, వాండ్లకు యెన్నటికిన్ని తీరని వివాదముగా వుండినందున, శీవరం గ్రామాణి వుండీ చెరిచెను, చచ్చీ చెరిచెను అన్న సామితెగా యేర్పడ్డది.

బండివాడు ఆడమనిషిని చంప దలచినకథ.

ఒకఆడది పుట్టింటినుంచి అత్తయింటికి పోవలెనని ఆగ్రామములో గుత్తైరిగినబండివాణ్ని వొకణ్ని కుదుర్చుకొని,తననగలున్ను బట్టలున్ను వొకపెట్టెలో పెట్టుకొని, తనకు యిద్దరు ముగ్గురు పిల్లకాయలు వుండగా వాండ్లను పిలుచుకొని, వేరే మొగవాండ్లు లేకుండా, వస్తూ వుండగా ; దోవలో గుమ్మడిపూడి వద్ద ఆబండివాఁడు తనబండిని వొకతప్పుదారిన అడవిలోకి తోలుకొని పోయి, అక్కడనిలిపి, అందుకు

పదిబారలదూరాన మరుగుగా వొకస్థలము చూచి, తానుమాత్రం బండి దిగి అక్కడికి పోయి, అక్కడ వొకగొయ్యి తీసి తిరిగీ బండిదగ్గిరికి వచ్చి, ఆమెను వొంటరిగా దిగి రమ్మని పిలిచెను.

అంతకు లోగా ఆబిడ్డ యీబండివాఁడు తనతో చెప్పకుండా అడవిలోకి పోయినందువల్ల తమకు యేదోవొక అపాయము సంభవించునని ఆలోచించి, ఆ బండిలో వుంచిననగలపెట్టె యెత్తి, ఆ సమీపములో వుండేవొకపొదలో పారవేసెను. అది తెలియక ఆబండివాఁడు ఆబిడనుపిలుచుకొనిఆగోతివద్దికిపోయి, ఆమెను అందులో దింపి, గొంతుమట్టుకు మన్ను కప్పి, తిరిగీ బండి వద్దికివచ్చి చూచేవరకు, ఆబండిలో వుండినసొమ్ములపెట్టె కనపడక పోయెను. అందువల్ల తిరిగి ఆబిడెవద్దికి పరుగెత్తి ఆపూడిచిన మన్ను కొంచెము యివతలికి తీసి,ఆపెట్టె యెక్కడ అని విచారించెను. అందుకు ఆమె తాను దాచినస్థలము తెలియచేసెను. తరువాత, ఆ బండివాఁడు ఆ పొదవద్దికి పోయి, పెట్టెచూచి పొదలో చెయి పెట్టి, పెట్టెను యీడవ బోయ్యేటప్పటికి, అందులో వొకపెద్ద తాచు వుండి కరిచినందువల్ల చచ్చెను.

పిమ్మట కొంతసేపటికి ఆపిల్లకాయలు ఆకలికై ఘోరున యేడుస్తూ వుండిరి. ఆపాము పొదలోనుంచి లేచి దారిలోకి వచ్చి, మార్గస్థులను అడ్డగించసాగెను. అందులో కొందరు యీపాము చేశేకృత్యములవల్ల అది కరవ రాలేదనిన్ని, అది వుండేచోట యేదో వొకవింత వుండుననిన్ని యోచించి, దాన్ని వెంబడించి పోయ్యేవరకు, అది వాండ్లను పిలుచుకొని పోయి, ఆ బండి వుండే చోటునున్ను ఆస్త్రీని పూడ్చినగొయ్యినిన్ని చూపించెను. వాండ్లు, ఆపల్లములో వుండే మన్నంతా లోడి, ఆపెను చిన్నవాండ్లతో కూడా ఆసమీపగ్రామానికి తీసుకొని పోయి, ఒక బ్రాహ్మణయింట వుంచి తాము వెళ్లిపోయిరి.

“ఆధి కాశి మొసలుచెఱుచును” అనడమును గురించినకథ.

బాలిశెట్టి బహుధనమును సంపాదించి, వొకటి మీద నొకటిగా మూడు మేడలను కట్టుకొని వుండెను. అతను చనిపోయినతర్వాత అతనికుమారుడు పోలిశెట్టి తండ్రి సంపాదించినధనమును బహు

జాగ్రతగా కాపాడుకొంటూ రాగా, వొకప్పుడు తనకు పరమాప్తుడుగా వుండిన సోమయ్యప్రేరేపణ చేత, వొకదెబ్బన నాలుగువాడల చింతపండు తీసి, తన మిద్దెలను నించెను. అతడు వుండినపట్టణము లోని చిల్లరవర్తకులు అతనివద్దికి వచ్చి, ఆ పండును మీరు కొన్నధర, శలవులు పోగా, నూటికి అయిదు వంతునలాభము పెట్టుకొని, మాకు విక్రయము చేయండి అని అడిగిరి. అందుకు అతను నూటికి పది హేనులాభమిస్తేనే గాని, అమ్మనన్నాడు.

ఇట్లా వుండగా, మరి కొన్నాళ్లకు మరీ రెండు వాడల చింతపండు వచ్చినది. ఆ సమాచారము ఆ పోలిశెట్టికి తెలిసి, యీపండును వూళ్లో వారుకొను క్కొంటే, తనపండుకు గిరాకి లేకపోవునని, కడమ వర్తకులమీాద పోటీ చేసి, అధికవెల బెట్టి ఆ రెండు వాడలపండునున్ను అప్పుసప్పు చేసి, కొని తనమేడ లో తెచ్చి పెట్టుకొని, తాను చెప్పేవెలకు కాసైనా తగ్గించనని మొండిపట్టుగావుండెను. అందువల్ల వూ ళ్లో పండు చిక్కక జనము తకతకలాడుతూ వుండె ను. ఈచిల్లరవర్తకులున్ను అతనిదగ్గర పండు కొనకుం

డా, వొకటే పట్టిగా వుండుకొని, యీవూళ్లో పండు నిండాప్రియముగా వున్నది ; శీఘ్రముగా పంపవల సినదని ఆయారేవులకు వ్రాసేటప్పటికి, మరి రెండు నెలలకంతా నాలుగుతట్లనుంచి పండు యేకముగా వచ్చిపడి, పోలిశెట్టి కొన్నధరకు చెరిసగానికి అమ్మ సాగిరి.

పోలిశెట్టి అప్పుడైనా ఆపండును సగము వెలకైనా అమ్ముకొని రూకలు చేసుకోకుండా, యింకా చూతామని, ఆపండును అమ్మక పెట్టుకొని వుండినందున, మేడ దూలములలో కొన్ని బరువుకు వంగినవి ; కొన్ని విరిగినవి. ఆ పండంతా లోలోగా పుచ్చి పోయినందున కూలి బెట్టి వీధిలోకి యెత్తి పారబోయించ వలసి వచ్చినది. అంతట అప్పుల వాండ్లు ఆ మేడలను యేలము వేయించి, యిడియగొట్టి, నేలతోనేలగా చేసిరి. పోలిశెట్టి బుక్కాపక్కీరి అయి అన్నానికే అఘోరిస్తూ వుండెను.

ఈరీతిగానే యింగ్లాండుసీమలో ఒకవర్తకుడు బీదవాండ్లుగా వుండేస్త్రీలు నల్లమేజోళ్లుతొడుక్కొనేది చూచి, యెక్కడి నల్లమేజోళ్లు తానే తెప్పించుకొని, ఒకటికి నాలుగింతలవెలకు అమ్మెను. ఆ బీద

స్త్రీలు అంత వెలబెట్టి నల్లజోళ్లుకొనలేక, వాటిని తొడుక్కొనే మర్యాద చాలించి, తెల్లమేజోళ్లు తొడుక్కొ సాగిరి. గనుక, వానినల్లమేజోళ్లు తొడుక్కొనేవాండ్లు లేక పోయినందున, వాడున్ను దివాలెత్తెను.

-⁕ దయ్యమునకు వెరచిన బ్రాహ్మణునికథ. ⁕-

గంగవరము అనేవూరిలో ఒకకాపవాడు రొంపి దుక్కి దున్నుతూ వుండగా అస్తమానమైనది. మబ్బు కమ్ముకొన్నది. పొడిపొడి చినుకులు రాలుతూవుండినవి. అప్పుడు ఆకాపవాడు యెద్దులను విడిచిపెట్టి కాడి రొంపిలో నాటి, ఆకాడికి యెగువవుండే తొలిలో ముండ్లకోల అడ్డముగా దోపి, ఆయెద్దులకు కట్టినమోకులను చుట్టలు చుట్టి, ఆ కఱ్ఱకు యివతల అవతల తగిలించి, ఒకచింపికంబడిని చినుకులకు అడ్డముగా ఆకాడిమీద వేసి వాఁడు యింటికి పోయెను.

ఆసమీపమునందు ఒకపల్లెలోనుంచి ఒక బ్రాహ్మణుఁడు రాత్రి చీకటివేళ వొంటిగా ప్రొద్దుపోయి ఆదోవనే గనిమెమీద బురదచేత కాళ్లు జారుతూ వుండగా, నడమ మెరిసినప్పుడు దిక్కులు చూస్తున్ను వచ్చెను.

అక్కడ యీకాడి ఒకదయ్యమనిన్ని, దానినెత్తిన వుండే చింపి కంబడి విరియబోసుకొన్న తలవెంట్రు కల జడలనిన్ని, ఆకర్రకు రెండుపక్కల తగిలించిన మోకులు గాలికి కదలగా అవి దయ్యపుచేతులనిన్ని, తన్ను కొట్ట వచ్చేదయ్యమని భ్రమిశి, ఆగాధాంధ కారములో భయపడి, కేక వేశి, అంతలో ధైర్యము తెచ్చుకొని, తనచేతికర్రతో తనబలముకొద్ది వొక దెబ్బ తీశెను.

ఆదెబ్బ ఆకాడిమీాద తగిలి టక్కున ధ్వనివినిపిం చెను. ఆధ్వని విని, ఈ బ్రాహ్మణుఁడు ఆ దయ్యము చేత వుండే ఆయుధమునొక్క దెబ్బ అని దిగులు పడి, బురదలో బోర్ల పడెను. ఆకాడి అటు పక్క బురదలో తతాలున పడెను. అంతట ఆబ్రాహ్మ ణుఁడు ఆధ్వని విని తనమీాదికి గంతు వేసి వచ్చేదయ్య పుకాళ్ల చప్పుడని మూర్ఛపోయెను.

తరువాత కొంతసేపటికి మబ్బు విడిచి చంద్రో దయమయి, వెన్నెల రాగానే, ఈబ్రాహ్మణుఁడు లేచి దిగులు పడుతూ, నాలుగుపక్కలా చూచి, దయ్య ము తన్ను విడిచి పోయినదని మనస్సులో యెంచి,

మళ్లీ ఆగనిమెమీాద యెక్కి ముందర చూడగా, ఆకాడి బురదలో దోవదగ్గిర పడి వుండెను.

తనచేతి కఱ్ఱయున్ను అక్కడ వుండెను. ఆకఱ్ఱ తీసుకోనేటందుకు దానిదగ్గిరికి పోయి, ఆకాడిని చూచి ఒకవేళ యీాకాడే మనకు చీకట్లో దయ్యముగా అగుపడెను యేమో అని విచారించి, ఆ కాడిని యెత్తి యథాప్రకారముగా బురదలో నాటెను.

మునుపటి వలెనే కాడి తొలిలో కఱ్ఱ చొప్పించి, రెండు పక్కలా మోకు తాళ్లు వేలాడ వేశి ఆ చింపి కంబడిని బురద పొయ్యేటట్టుగా ఝాడించి, ఆకాడిమీాద కప్పెను.

అటువెనక, ధైర్యముగా దానిదగ్గెర నిలుచుండి చూచి, ఓహో! నేను భ్రమిస్తిని! యిది దయ్యము కాదు. యిక యెవరయినా యీా దోవన వస్తే, వారు ఈలాగునునే భయపడుదురని, వాటినంతా యెత్తుకొని యివతలిపూరికి వచ్చెను.

ఆవూరిదగ్గెర ఒకగుంటలో నీళ్లు వుండగాచూచి, ఆందులో వీటినంతా వేసి, తాను స్నానముచేశి,

యింటికి పోయి తడిగుడ్డలు విడిచి వేరేగుడ్డలు కట్టు కొని, అప్పుడు తనవారితో యీవృత్తాంతమునంతా నవ్వుతున్న వారిని నవ్విస్తున్నచెప్పి, లోకములో దయ్యములన్ని యిటువలెనే భయపడే వారికి అగుప డును. గుండెదిటవు గలవారికి దయ్యమే లేదు అని సిద్ధాంతము చేసెను.

మర్నాడు ఆకాపవాఁడు దున్నేటందుకు పోయి, అక్కడ తాను నాటినకాడి మొదలైనవి లేనందున, ఆవూరి అచ్చుకావలివానితో చెప్పెను.

వాఁడు జాడలు విచారించి, ఆగుంటదగ్గెర పోబడి చూచి, ఈబ్రాహ్మణుడి అడుగులజాడ పట్టి ఈ బ్రాహ్మణ్ని అడగగా, అతడు ఆగ్రామస్థులను అంద రిని నడివీథిలో గుంపు గూర్చి, యీకథంతా సవిస్తా రముగా చెప్పి, అందరిని నవ్వించి, ఆకావలివాడితో ఆకాడి మొదలైనవి ఆ గుంటలోపడవేశినానని చెప్పెను.

అటువెనక, ఆ సంసారి అవి తీసుక పోయి దున్ని, మునుపటివలెనే ఆబురదలో నాటి రాత్రి యింటికి వచ్చెను.

తరువాత, ఆ వూరివాండ్లు ఆదోవనే కొందరు వచ్చి, చీకట్లో ధాన్ని చూచి యెవ్వరు భయపడక, ఆబ్రాహ్మణుడిమాటను తెలుచుకొని ఆశ్చర్యపడిరి. ఇది చోద్య మైన వృత్తాంతము.

దుగ్గిశెట్టి కొడుకుల కథ.

ముప్ఫయియేండ్లకిందట నెల్లూరుశీమలో దామరమడుగు అనేగ్రామములో దుగ్గిశెట్టి వారు అనేకోమట్లు వుండిరి. వారు నిండా పేదవాండ్లు అయినందున, కూలికి వడ్లు దంచుకొని మూటలు మోసుకొని వుప్పు అమ్ముకొని జీవనము చేస్తూ వుండిరి. వాండ్లలో ఒకముసలివాడికి యిద్దరుకొడుకులు. వాండ్లు పెద్దవాండ్లై తండ్రి చేసేకూలిపనితాము చేస్తున్ను, తండ్రికి ఒకకష్టము లేక యింట్లోనే వుంచి వుపచారము చేస్తూ వుండగా, పెండారిదండుగుర్రము ఆ దేశము దోచుకోవడమునకు వచ్చినది.

అందులో ఒకగుర్రపువాఁడు గొప్పధనవంతుల యిండ్లలో దొంగిలించినబంగారు వెండి సొమ్ము

లున్ను, ముత్యాలు రత్నాలు పగడాలున్ను, వరహాలు రూపాయలున్ను, వొక సంచిలో రెండుపక్కలా సమముగా వేశి, దాన్ని గుఱ్ఱముమీద వేసుకొని, యీవూరికి వచ్చి, యీకోమటియిండి పెరటిపక్కసందులో దోవవుండగా, ఆదోవలోనుంచి యీకోమటివాడి పెరటికి వచ్చెను. అక్కడ వొకబావి వుండెను. దాని దగ్గర వొకతొట్టి వుండెను. మరిన్ని వొకకొయ్య పాతి వుండెను. దానికి కొంచెము దూరముగా గడ్డివాము వుండెను. ఆతొట్టిలో ఆయింటివాడు బట్టలు వుతుక్కోవడమునకు నిండా నీళ్లు చేదిపోశి పెట్టి వుండెను. యీదండు వస్తున్నదనే భయము చేత, ఆవూరివాండ్లందరు వలసబోయిరి.

అప్పుడు ఆయింటివాండ్లున్ను పోయిరి. ఆకోమటి ముసలివాడుమాత్రం అందరితో కూడా పరుగెత్తి పోలేక, తనకొమాళ్లను యిద్దరిని యెక్కడనయినా పోయి బ్రతుకండని పంపించి, తానుమాత్రం ఆగడ్డివాములో దూరుకొని దాగి వుండెను. అప్పుడు యీదండు గుఱ్ఱపువాడు తనగుఱ్ఱమునిండా ఆకలిచేతను దాహముచేతను అలిసి వుండగా, దైవాధీనమువల్ల యీ తోటలో కావలశిన గడ్డిన్ని, యీ తొట్టిలో కావలశిన నీళ్లున్ను సిద్ధముగా వుండడము చూచి,

ఆ తొట్టిలో నీళ్లు తాను కొంచెము తాగి, గుర్ర మునకు తాగించి, ఆగడ్డివామిలో గడ్డి దూశి గుర్ర ముముందర వేశి, అది తినేలోగా యీయింట్లో దూరియేమైనా నగలు దొరికితే తీసుకొందామని, ఆయింట్లో ఆగుర్రపువాడు జొరబడెను.

అప్పుడు, యీగడ్డివామిలో దూరుకొని వుండే ముసలి కోమటివాడు, అక్కడ యెవరూ లేనందున, నాలుగుపక్కలా చూచి, బయిటికి వచ్చి, ఆగుర్రము మీద నుండేనగలకంట్లమును పట్టి చూచి, స్వామి కటాక్షంవల్ల మనదరిద్రము తీరేకాలము వచ్చినది. యీకంట్లామును యీబావిలోతోశి, యీ గుర్ర మును యీదోవగుండా వెళ్లగొట్టి, యథాప్రకార ముగా యీగడ్డివామిలో దాగివుంటే, మనఅదృష్ట ము చొప్పున యికమీదట యేలాగవునో చూతా మని, ఆగుర్రమును బావి దగ్గిరికి తోలి, ఆ కంట్లా మును ఆ బావిలో తోశి, గుర్రమును కట్టు విప్పి, తరిమి, తాను యథాప్రకారముగా దాగి వుండెను.

ఆ గుర్రపువాడు తన గుర్రము గడ్డి తిని ఆసోదా పొందేమట్టుకు వూరికె వుండవలెను గదా అని, ఆయింటిదగ్గెర యింకా రెండు మూడు యిండ్లలో జొరబడి, పెట్టెలు కుండలు, గూళ్లు, సందులు,

గొందులు, మూటను, కొట్టడీలు, గాదెలు మొదలయినవాటిని వెతికి శోధించి తనకు యిష్టమైన వస్తువులు మూటలు గట్టి తీసుకొని తన గుఱ్ఱము దగ్గరికి వచ్చెను. అక్కడ ఆగుఱ్ఱము లేనందున, మిక్కిలి దిగులుపడి, యిదియేమి? మనుష్యులు యెవ్వరున్ను యిక్కడ లేరే; యీగుఱ్ఱమును యెవరు విప్పితరిమినారు? అయితే వొకవేళ అదే విడిపించుకొని పోయెనో! లేక, మనజోడుగాండ్లు యిక్కడికి వచ్చి తోలుకపోయిరో! తెలియక పోయెనే అని, గుఱ్ఱము జాడ వెతుక్కొంటూ పోయెను.

అటువెనక, ఆ గుఱ్ఱపువాడీసంగతి యేమాయెనో తెలియలేదు. మరి రెండు మూడు దినములకు యీదండు దూము తీరి, అందరు వారివారి యిండ్లకు వారు వచ్చి చేరిరి. తరువాత, యీ కోమటి ముసలివాడున్ను నిత్యము యీ బావిలో మనకు దారిద్ర్యహాతముగా ఆస్తి వున్నదని, అడుగడుక్కు ఆ బావిలో నీళ్లు చేదే నెపము చేత, తొంగి తొంగిచూస్తున్ను, రాత్రింబగులు దానియందే జ్ఞాపకమువుంచెను. నెల దినములు తాళి, వొకనాడు యింట్లో అందరున్ను పొరుగూరిలో తిరునాళ్లకు పోయినందున, సందడిలేదు గదా యని, యెంచి, తనయిద్దరు

కొమరాళ్లనున్ను ఆవృత్సవమునకు పోవద్దని నిలుపు కొని, ఆదినము రాత్రి రెండు జాములప్పుడు ఆ బావి దగ్గిరికి వచ్చి, ఆ కంట్లమును చేంతాళ్లకు కట్టి చేది, యింటికి కొంచపోయి, విప్పి, చూడగా, అందులో తళతళమనే అనేకములైన మంచి మంచి సొమ్ములు వుండెను గనక, బ్రహ్మానందమును పొంది, ఆ సంచిని నిప్పులో వేశి, జాడ తెలియకుండా కాలిచి, ఆ నగలను వొక కుండలో వేశి, ఆబావిదగ్గెర నీళ్లతొట్టి కింద పూడ్చి పెట్టి అందులో వున్న రొక్కము కొంత వెత్తి, వేరే వొకచోట తనకు కావలసినప్పుడు వుపయోగించేటట్టు భద్రము చేసుకొని, క్రమక్రమముగా నానాటికి కొంచెకొంచెము తన కులవృత్తియైన వర్తకము చేసుకొంటూ, వొకరి దగ్గెర అప్పు సప్పు తెచ్చుకొన్నట్టు, బైటికి తెలియ చేస్తూ, లోలోపల రహస్యముగా యీ ధనమునే వృద్ధిబొందించుకొంటూ వచ్చెను.

ఆముసలివాడు చనిపోయిన వెనక, ఆ యిద్దరు కొమాళ్లు యీధనమును సమభాగముగాపంచుకొని, సుఖముగా ఆస్తిమంతులై వుండిరి. ఈసంగతి అతి

గూఢమైనప్పటికిన్ని, ఆ ప్రాంతమందు వుండే అందరి కిన్ని విశదమై వదంతిపుట్టి వుండెను.

దున్నపోతు కథ.

1. నెల్లూరిశీమలో కోడూరు అనే గ్రామములో పుల్లారెడ్డి అనే సంసారి వొకదున్నపోతును శేద్యమునకు కొని, లెస్సా మేపు వేశి, తతివచ్చేమట్టుకు ఆ దున్నపోతును కాపాడుతూ వుండెను. అటువెనకవాన కురిశి, వూళ్లో వుండేసంసార్లు అందరున్ను అరకలు కట్టుకొని దుక్కి సాగించుతూ వుండగా, యితడున్ను యీ దున్నపోతును యింకా వొకదున్నపోతుతో చేర్చి, కాడి గట్టి దున్నపోతే, యీపోతు, కదలక పోయినందున ఆ రెడ్డి ముల్లు కర్రతో ముడ్డిమీద పొడిచెను. అట్లాపొడవగానే గంతు వేశి పలుపులు తెంచుకొని, కేక వేశి, కొమ్ములుచిమ్ముకుంటూ, విడిబడి పరిగెత్తెను.

2. అటువెనక, కొందరు మనుష్యులు దాన్ని పట్టుకోవలెనని వెంబడించిరి. అది ఆమనుష్యులను యెదిరించి పొర్లించి పొర్లించి పొడిచి, కాళ్లతో తొక్కి కొమ్ములతో చిమ్మి, కొందరిని చంపెను. కొందరికి

కాళ్లు విరిగెను. కొందరికి కీళ్లు విరిగెను. కొందరు పరుగెత్తి పోయిరి. పిమ్మట, యీ దున్నపోతు తన కంటికి అగుపడ్డమనిషిని యెంత దూరమందైనా చూచి, తరిమి పొడిచి చంపుతున్న, వొకరిచేత తాను పట్టుపడకుండా, మదము బట్టి తనమనస్సు వచ్చినట్టు, కొత్తగా వాన కురిశి పయిరుపచ్చగా వుండడముచేత, కడుపునిండా మేశి, చెరువులో నీళ్లు తాగి, ఆవూరికి పొరుగూరికి వచ్చేపొయ్యేదోవలో చెరువు కట్టకింద పండుకొని వుండెను. అప్పుడు దానిభయమువల్ల మూడు దినములు ఆదోవను మనుష్యులు నడవడము నిలిచి పోయినది. అంతట ఆగ్రామస్థులందరున్ను వూళ్లో దండోరా వేశి తమ చిన్నవాండ్లను ఆతట్టుపొలములకు పోకుండా భద్రము చేసుకొనిరి.

3. ఇట్లా వుండగా, నాలుగో దినము వొకకోమటివాడు వుప్పుమూటనెత్తిన పెట్టుకొని, వూరూరికి అమ్ముకోవడమునకు వస్తున్న, యీదోవలో యీ దున్నపోతు వుండేది యెరుగక, నిశ్చింతగా వచ్చెను. ఈదున్నపోతున్ను మదము బట్టి, ఆ చెరువుకట్టకింద మొలపొడుగు గడ్డిలో కావలసినమట్టుకుమేసి పండు

కొని వుండెను గనక, ఈ కోమటివాడు సుమారు పది బారల దూరములో వచ్చేటప్పుడు పీడికాలి చప్పుడు విని, ఆదున్నపోతు లేచి, లేడిని చూచిన పెద్దపులి వలెనే వొకగంతు వేశి, తల తిప్పుకొం టున్ను, అరుస్తున్ను, తోక ఝాడిస్తున్ను, కండ్లు వురుముతున్ను, చెవులు నిక్కపొడుచుకొంటున్ను, ఫిరంగి గుండు వలె యీకోమటివాడి మీదికి దుమికెను.

4. అప్పుడు యీకోమటి వాడు ఆ వుప్పుమూట అక్కడ పడవేశి, సమీపమునందు ఆచెరువుకట్ట మీద రెండు తాటిమానులు పంగలుగా నడమ సందు కలిగి వుండగా, ఆపంగలసందులోదూరి పరు గెత్తెను. యీదున్నపోతున్ను వాణ్ని చంపేటందుకు కూడా తరిమి, ఆ రెండు మాకులసందులో అతి వేగముగా జొరబడెను. అప్పుడు దీని రెండు కొమ్ము లున్ను ఆ సందున యేలాగున చిక్కుకొనెనో తెలి యదు. దానికి వొక్కొక్కకొమ్ము సుమారు మూడు గజముల పొడుగు వుండును. దానిమెడ మూరెడు పొడుగు వుండును. దానిశరీరము కొంచెపాటియేనుగ పిల్లంత వుండును. అటువంటి ఆదున్నపోతుమెడ అం దులో చిక్కుకోగానే, వెనకకు గాని ముందరికి గాని

పోలేక, అరుస్తూ రొజుకొంటూ పదిమాట్లు వెనక్కు-ముందరికి వూకించేటప్పటికి, ఆ రెండు తాటిమానులున్ను ఒక మాని వేళ్లు ఒక మాని వేళ్లతో అల్లుకొని, వొకటే దుంపగా అడుగు నుంచి పెళ్లగిల్లి, దీని మెడ మీద పడెను. అప్పుడు యీ దున్నపోతు ఆ దినమంతా ఆ రెండు మానులనున్ను మోశి, యిటు అటు తోశి, మదమణిగి స్రుక్కెను.

5. అటువెనక ఆ గ్రామస్థులు ఈవుప్పు అమ్ముకొనేకోమటివాడి ముఖాంత్రముగా యీసమాచారము విని, గుంపులు గూడుకొని, అందరు యీ వేడుక చూడ వచ్చిరి. కొందరు అయ్యో! పాపం అనిరి. కొందరు దీనికి దేవుడు యీలాగంటిశిక్ష చేశినందువల్ల మనమంతా బ్రతికితిమనిరి. మరికొందరు యికను యిది చస్తుంది; దీనికి యీ బళువు విడుదల చేయించ వలెనని చెప్పిరి. ఆపుల్లారెడ్డిదగ్గరికి వచ్చి, దీని కొమ్ములు పట్టి చూస్తే, యిది బహు సాధువుగా కండ్లలో నీళ్లు గార్చుకొంటూ, యెప్పుడెప్పుడు యీమెడమీదికొంకిని విడిపింతురో అని, బహుదీనభావముతో చూచెను.

6. అప్పుడు దీని కొమ్ములకు తాడుకట్టి, గొడ్డండ్లు తీసుకవచ్చి, ఆ తాటి మానులు యీపోతుకు తగల

కుండా వుపాయముగా వేళ్లున్ను బరిగెలున్ను వరికి వీడదీశి, యీ పోతును తప్పించిరి. అటువెనక వొక దినము కట్టివేశి, కొంచెము గడ్డివేశి నీళ్లు పెట్టి, మర్నాడు కాడిన గట్టి దున్నేటప్పటికి అన్నిపోతుల కంటె యిదిబహుబుద్ధిశాలిగా మొదటియేరున బహు వడిగా దున్నెను.

గ్రామశక్తికి పొంగలిపెట్టిన కథ.

1. కోవూరనే గ్రామములో పుల్లారెడ్డి అనే సంసారి గ్రామశక్తికిపొంగలి పెట్టడమునకు వొక మంచిదినము యేర్పరచుకొని, ఆ దినము తనకుటుంబములో వుండేపిల్లలు పెద్దలు ఆడవాండ్లు, మొగవాండ్లు,జీతగాండ్లు,చుట్టాలు, పక్కాలు,ఆశ్రితులు, యాచకులు మొదలయినవారు అందరున్ను తలఅంటుకొని, స్నానముచేశి, మంచి వస్త్రములు అలంకరించుకొని, సొమ్ములు పెట్టుకొని, గంధము పూసుకొని, పువ్వులు బెట్టుకొని ముచ్చటగా గుంపులు గూడుకొని, యింటినుంచితర్లి, ఆ పొంగటికి కావలశిన బియ్యము,పప్పు, పాలు, నెయ్యి, పెరుగు, బెల్లము, పండ్లు, పువ్వులు, గంధము, సాంబ్రాణి, కర్పూరము, వక్కలాకులు, దక్షిణ మొదలయిన వాటిని సిద్ధపరుచు

కొని, మేళగాండ్లను తీసుకొని ఒక మేకపోతును నీళ్లు పోశి కడిగి, తుడిచి, ముఖానికి పసుపు బూశి, కుంకుమ పెట్టి, గంధము పూశి, పువ్వుల దండమెడను వేశి, అలంకరించి, మెడకు తాడు గట్టి చేత పట్టుకొని, గంపలలో సమస్త వస్తువులున్ను వుంచి, కూలివాండ్ల నెత్తిన పెట్టి, కొత్తకుండలు, చెరుకు తుంటలు, దోసపండ్లు, గుమ్మడి పండ్లు మొదలయినవి యెత్తించుకొని పోగా, యీ మేకపోతును నడమ నడిపిస్తూ, వొకడు పోయెను. పనివాండ్లు ముందర, వెనక యీ సంసార్లు అందరు బహువేడుకగా మేళతాళాలతో పోతూవుండిరి.

2. ఇంతలో శేషంభట్లు అనే ఒక ముసలి బ్రాహ్మణుఁడు, ఆ దోవన యెదురుపడి వస్తూవుండగా, యీగుంపులో వాండ్లు కొందరు ఆముసలి బ్రాహ్మణ్ని చూచి వెక్కిరించిరి. కొందరు యెగతాళి చేశిరి. కొందరు వొంటి బాపడవు యెదురుగా యెందుకు వస్తివి అనిదూషించిరి.అప్పుడు ఆబ్రాహ్మణుఁడు యీ నీచులను తాకలేక, వోరగా తొలగి పోవడమునకు యత్నము చేస్తున్నాడని తెలుసుకొని, కొందరు కొంటెలు ఆయన దోవకు అడ్డముగా చేతులు చాచి, తాకు తామని కేకలు పెట్టగా, ఆ సందడిలో యీ

మేకపోతు తుల్లిపడినది. ఆ బ్రాహ్మణుఁడు ఈ శూద్రులను తాకలేక తొలఁగి, అంగలు వేసుకొంటూ త్వరగా నడవడమును చూచి, వో మేకపోతా, నీవున్ను యీ బ్రాహ్మణుడి వలెనే చక్కఁగా దోవ నడవక, తుల్లీ పడుతున్నావేమని ఒకఁడు చెప్పెను.

3. ఆ బ్రాహ్మణుఁడు ఆ మాట విని, వాడితో ఒక జ్ఞాన ప్రదమైన మాట చెప్పెను. అది యేలాగంటే; యీ మేకపోతునున్ను నన్నున్ను తుల్లిపడడమునందు, వుపమానించితిరి; ఇప్పుడు మీరు అందరున్ను యేలాగున అలంకరించుకొని, బహు వేడుకగా పోతున్నారో, ఆలాగుననే యీ మేకపోతున్ను లెస్సగా అలంకరింపఁబడి వేడుకగా వస్తున్నది. అయితే, దానికి మీకు యీ వేడుక యందు తారతమ్యము యిప్పుడు యెంత మాత్రము లేదు. ఇక మీదట ఆ శక్తి గుడి వద్దికిపోయిన వెనక, యీ మేకపోతును మీరు నరికి తినవచ్చుననే ఆనందము మీకు కలిగి వున్నది. ఆ జంతువు జ్ఞానము లేనిదైనప్పటికిన్ని, మీవలెనే యెన్నడు యెరుగని అలంకారము నేడు పొందితిమని, ఆనందపడుతూ శక్తి గుడి దగ్గిరికి పోయి, యికమీదట చస్తామనే దిగులు యెంతమాత్రము లేక, అక్కఁడ నరికిన వెనక, శాశ్వ

తమైన ఆ పందమును నిర్విఘ్నముగా అనుభవించ బోతున్నది. మీరుదాని మాంసము తిని కొంచెము ఆనందము అనుభవించి, మళ్లీ ఆ మాంసము జీర్ణ మైన వెనక, ఆకటికి దుఃఖపడబోతున్నారు. గనుక, ఆ మేకపోతు తుళ్లడము సహజము; మీరు తుళ్లడ ము సహజము కాదూ అని ఆ ముసలి బ్రామ్హణుడు చెప్పెను.

4. ఆ సమూహామునకు యజమానుడయిన పుల్లా రెడ్డికి మనస్సు కలుక్కుమని, యీ బ్రామ్హణుడిమాట వినగా, యీ జీవహింస చేయుడము మన జిహ్వా చాపల్యము కొరకే గాని, మరి యేమి విశేషమున్ను అగుపడ లేదు, మన పిల్లలు మనచేత యేలాగున పెంచబడిరో, ఆ లాగుననే యీ మేకపోతున్ను పెం చబడినది. మన పిల్లల వలెనే దీనికిన్ని అలంకారము చేశి కూడా తోలుకపోతున్నాము. యిప్పుడు అంద రికి సంతోషమును యీ మేకపోతుకు మాత్రము యే అపరాధము లేకనే ప్రాణహానిన్ని సంభవించ డము మిక్కిలి అనుచితముగా వున్నది. ఈ మాంస భక్షణము బహుకాలము నుంచి అభ్యాసమై నందున, దాని వ్యసనము మనకు సంతోషకర ముగా వున్నది. కాబట్టి, కడమ అన్ని వస్తువులు

శక్తికి నైవేద్యము చేశినందువల్ల యేమి ఫలమో, అదే చాలును. ఈ పాప కృత్యము నిలిపి, నేటి దినము సాక్షాత్తుగా యీమేకపోతు పాలిటి దైవము వలె, యీ బ్రాహ్మణుడు చెప్పిన మాటలవల్ల, మనకున్ను శ్రేయస్సు కలిగినదని మనస్సులో నిశ్చయించి, ఆ గుడిదగ్గిరికి పోయి, పొంగలి పెట్టి, నైవేద్యము చేశి, ఈ మేకపోతునుమాత్రము చంపక, ఆ దేవర యెదట నిలిపి, ప్రాణముతోనే నైవేద్యముచేశి, దాని మెడతాడువిప్పి, చుట్టూవున్న మనుష్యులందరు వేడుకగా చేతులుచప్పట్లు గొట్టుతూ, కిలారింపుచూ, గంతులు వేస్తూ పురికొల్పగా, తప్పెటలు, తుడుములు, చెవులు చెవుడుపడేటట్టు వాయించగా, అదురువేట్లువేయగా, ఆకాశబాణములు రువ్వగా ఆ మేకపోతును దేవరకే ప్రీతి అని తరిమిరి.

5. అప్పుడు మేకపోతుకు మునుపు చస్తామని భయమున్ను లేదు. యిప్పుడు బ్రతికినామని సంతోషమున్ను లేదు. ఈ జనులకు ఈ మేకపోతును చంపక విడిచిపెట్టేటప్పుడు కేకలుపెట్టుటవల్ల గొల్లుచేతబయిటికిసంతోషమే కాని,మనస్సులో అయ్యో!వృథాగా వెర్రిబ్రాహ్మణుడి మాటలువిని, నోటికి రుచిగా కడుపుకుమస్తుగా యీ మేకపోతు నంజుడు తినడమునకు

ప్రాప్తిలేక పోయెననే దుఃఖముకలిగి వుండెను. అప్పుడు ఆ మేకపోతుకున్ను ఈ జనులకున్ను వుండేదశ విమర్శిస్తే, కొంచెమే వ్యత్యాసము. యేలాగంటే ; మేకపోతుకు దేవరయెదట నిలిపి చంపక విడవడము వల్ల బ్రతికితిమని, లోపల సంతోషమున్ను, ఈ జనుల కోలాహలము వల్లనున్ను, వాద్యధ్వనుల వల్లనున్ను అదలించి తరమడమువల్లనున్ను బయిటికి దుఃఖమున్ను జనులకు ఆ మేకపోతును తరిమి వెళ్లగొట్టె వేడుక బయిటికిన్ని, దానిమాంసము అబ్బలేదనే దుఃఖము లోపలానున్ను కలిగి వుండెను. గనుక, ఈ ధర్మ సూక్ష్మమును ఆ పుల్లారెడ్డి చక్కగా ఆలోచించి, ఆదినము మొదలుకొని మాంసభక్షణము విడిచిపెట్టెను.

బ్రాహ్మడికి మాన్యము యిచ్చిన వాడేనా మాలవాఁడు అనే కథ.

1. గుంటూరి శీమలో వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు అనే ఒక జమీాన్‌దారుడు బహు భాగ్యవంతుఁడై, బహు దాత అని కీర్తి బొంది వుండగా, ఆయన దేశములో ఒక పల్లె సాగుబడి చేయడమునకు సంసార్లులేనందున, ఒక మాలవాడికి 10 సంవత్స

రములకు సంవత్సరం 1-కి రు 150 ల చొప్పున ఆపల్లె ను బిల్‌మక్తాకు యిప్పించెను. ఆ మాలవాఁడు కొందరిని లోపాయకారి సంసార్లను కూర్చుకొని, కమతము పెట్టి, చెరువు మరమ్మతుచేసి, పొలముఅచ్చు కట్టి మెట్ట మాగాణి అంతా లెస్సా సాగుబడి చేసే వరకు వానలుకురిసి ఆ గ్రామమునిండుగా ఫలించెను. ఆ ఫలమును చూచి, ఆ మాలవాఁడు బహుసంతోషించి; ఆ పల్లెలో వుండే ఒక బ్రాహ్మణునికి యిద్దుము వి త్తనాలపట్టు ఒక మాన్యము యిచ్చెను.

2. అటువెనక ఆ పది సంవత్సరములు మక్తా తీరేమట్టుకు, ఆ బ్రాహ్మణుడికి ఆ మాన్యమును తన కమతములోనే దున్నించి, లెస్సా నీళ్లు గట్టి, పండగానే ప్రత్యేకముగా కోశి కుప్ప వేశి, నురిచి, యిరుగోరున్ను ఆ బ్రాహ్మణుడికే యిస్తూ వచ్చెను. తర్వాత, పదిసంవత్సరములకు మక్తా తీరిన వెనక, ఆ గ్రామము క్రమపడి లెస్సగా ఫలించడమును యేలినవారు విని, తమ అమానీలో వుంచుకొని, తమ బావమరిదిని అములుదారుణ్నిగా యేర్పరచి, అతని వశముచేశిరి. అప్పుడు ఆ బావమరిది ఆ వూరికి పోయి, ఆ గ్రామముయొక్క స్థితి అంతా తెలుసుకొని, ఈ

బ్రాహ్మణుడికి ఈ మాన్యము యేలాగు వచ్చినది? యెవరు యిచ్చినారని విచారించెను.

3. అప్పుడు ఆబ్రాహ్మణుడు రెండునిమ్మపండ్లున్ను ఒక టెంకాయయున్ను తీసుకపోయి, ఆశీర్వాదము చేశి ఆనాయడికి యిచ్చి ఆయన వద్ద కూర్చుండి, నేను ఈవూరిలో అనేకతరాలనుంచి కాపురము చేస్తున్నాను; నాకు జీవనములేక, చుట్టూవూళ్లలో అక్షయపాత్ర చేసుకొంటూ కష్టపడుతూ జీవనము చేస్తూవుండి, అటువెనక ఈ వూరు విడిచిపెట్టి యింక యెక్కడికైనా పోయి సుఖజీవనము చేతాము; యిది కాశా? కురుక్షేత్రమా? ఈ వూళ్లో కాపురము చేశినందుకు యేమి ఫలము? యిది గాక; మునుపు యిద్దరు ముగ్గురు సంసారముగా వుండినప్పుడు, చుట్టు పక్కల వూళ్లయందు యేమైనా ప్రయోజనములు అయితే, యాచకము చేస్తూ జీవిస్తూ వుంటిమి; యిప్పుడు కుటుంబము విస్తరించినది. ఈవి మట్టుపడ్డది, నేను తిరగలేను. గనక యింక యెక్కడనయినా మరివొక గళగ్రామములో కాపురము వుందామని యోచన చేస్తూ వుండగా, 10 సంవత్సరములకు మునుపు ఈవూరు గుత్తచేశిన

మాలవాఁడు అయ్యా! మీరు యెక్కడికి పోవద్దు? మీరు మహా పెద్దలు; నా దినములలో యీ పది సంవత్సరముల మట్టుకు మీకు మరేమి తొందర లేదు, నేను మీకు మాన్యము యిస్తున్నాను. మీరు సుఖముగా అనుభవించుకొండి. నా గుత్త తీరిన వెనక, మళ్లీ ౧౦ సంవత్సరములకు యేలినవారి దగ్గర కౌలు తీసుకోవలెనని వున్నాను; ఆలాగు తీసుకొన్న పక్షమందు, తమకు నిరాక్షేపణగా నేనే జరిగిస్తున్నాను; లేక వారి అమానిలో వుంచుకొన్న పక్షమందు, యేలినవారు మహా దాత గుణవంతులున్ను, మహా పెద్దలున్ను, మహా విద్వాంసులున్ను గనక, తమకు జరిగింతురు అని చెప్పి, ఆమాలవాఁడు నాకు దానపత్రము వ్రాశి యిచ్చి, యిదివరకున్ను జరిగించినాఁడు.

4. తమరు మహా ప్రభువులు; నేను తమకు ఆశ్రితుణ్ని; తమరు ఈ అధికారమునకు వచ్చినందుకు నాకు బహు సంతోషమైనది. యికమీఁదట మీరు యీ మాన్యము నాకు జరిగించవలశినదని చెప్పి, తన దానపత్రము ఆ నాయుడిగారికి చూపించెను. ఆ నాయుడు తన దగ్గిర వుండే ఒక కరణమును పిలిచి,

ఆ దానపత్రమును చదువమని విని, కోపించి, అహం కరించి, మాలవాడు దానపత్రము వ్రాశి ఇవ్వడ మున్ను, మేము జరిగించడమున్నా; ఆహా! కాలము యెంత వ్యత్యాసముగావున్నది! యీ మాటలు వింటే, యెవరయినా నవ్వరా? అని, యెగతాళి చేశి, ఆ దానపత్రమును చింపివేయించి, ఆ బ్రాహ్మ ణ్ని చూచి, నీకు యిటువంటి మాటలు తగవు; నీ మాన్యము కోరులో కలిశి పోయినది, యికను జరగ నేరదు, పొమ్మని చెప్పెను.

5. అటువెనక, ఆ బ్రాహ్మణుడు వాసిరెడ్డి వెంక టాద్రినాయడిగారి కచ్చేరిలో కనిపెట్టి వుండి, యీ జప్తీ చేశిన నాయడు అక్కడికి వచ్చినప్పుడు, యేలిన వారితో ఈ సంగతి యావత్తు సవిస్తారముగా మనవి చేశెను. అప్పుడు యేలినవారు తమ భావమరిదిని చూచి, యీ బ్రాహ్మణుడిమాన్యము యెందుకు జప్తీ చేస్తివని అడిగిరి. అందుకు ఆ నాయడు మన యొక్క తాలూకాలో యివ్వడమునకు పుచ్చుకోవడ మునకు మనమే అధికార్లము గాని, యింకొకరికి అధికారము లేదు. యిదిగాక, అల్పుడైనటువంటి మాలవాడు యిచ్చిన మాన్యమును మనముజరిగిం

చేదా? అని జప్తీ చేస్తినని చెప్పెను. అప్పుడు యేలి నవారు బ్రాహ్మణుడికి మాన్యము యిచ్చినవాడేనా మాలవాడు? అని చెప్పిరి. ఆ మాట విని, ఆ నాయ డు మొలలో చెక్కుకొని వుండే కత్తి తీసుకొని, యేలినవారిని పొడవడమునకు బదులుగా, తన్ను తానే పొడుచుకొనిచచ్చెను.

వాలాజాపేట రాయజీ మసీదు కథ.

1. ఆరికాటిలో నవాబు వాలాజా ప్రభుత్వము చేస్తూ వుండేటప్పుడు రాయజీ దివానుగా వుండి, ఆ నవాబుదయను పూర్ణముగా సంపాదించుకొని, తానే నవాబు అనేటట్టుగా సర్వస్వతంత్రుడై వ్యవ హారము చేస్తూ, కొన్నిదినములకు తర్వాత, ఆ వాలాజాపేరు పెట్టి ఆరికాటి దగ్గర ఒక పేట కట్టించి, బస్తీ చేయించి, అనేకవర్తకులను పిలి పించి, వారికి కౌలు * యిచ్చి, యీ వాలాజాపేట బహు ప్రసిద్ధమయ్యేటట్టుగా మీరు గొప్ప మళిగె లు పెట్టి వర్తకము చేయుమని శెలవు యిచ్చెను.

* Kowl, a writing of assurance, agreement or engagement; granted by Government to the cultivator of the soil.

2. ఆ ప్రకారమే అనేకమందివర్తకులు ఆ పేటలో చేరి వుండగా, యీ రాయజీ ఆ వాలాజా పేటలో ఒక గుడి కట్టిస్తే బాగావుండునని తలచి, సుమారు యాభై వేలవరహాలు ఆ గుడికి మదింపు వేసి, ఛుట్టూ అస్తిభారము ప్రాకారము వేయిస్తూ వుండెను. అప్పుడు పది వేలమందిజనము యేకకాల మందు గుంపుచేరి, కామాటము జరిగిస్తూవుండగా, ఆరికాటిలో నవాబు తన మిద్దెమీద యెక్కి తిరు గుతూవుండి, ఈ వాలాజాపేటలో ఈజనులయొక్క రొద గాలివాటుగా వినవచ్చెను. గనక, నిదానించి ఛూచేటప్పటికి, బహు జనసంఘము చేరినట్టు అగు పడెను. అప్పుడు, ఆ నవాబు దగ్గరవుండే బంట్రోతు లనుచూచి, యీపేటలో బహు సందడిగా వున్నదే; అది యేమని అడిగెను. అందుకు ఒకతురకమంత్రి దగ్గిర వుండి, నవాబుకు దండముపెట్టి, నా విన్నపము తమరు చిత్తగించి, నాయందు కోపించక వినేటట్ట యితే, యథార్థము మనవి చేసుకొంటున్నాను అని చెప్పెను.

3. ఆ నవాబు, "భయపడవద్దు నిజము చెప్పు" మని అడిగెను. అప్పుడు ఆ తురకమంత్రి చెప్పిన

దేమంటే; తమరు యీ రాయజీ అనే బ్రాహ్మణ్ని అభిమానించి సర్వాధికారము అతడియందువుంచి, తురకలనందరిని నపుంసకులను చేసి, అతడు యేమి చేసినప్పటికిన్ని, దాన్నేస్థిరపరుస్తూ వుండడము చేత, అతడు మదించి, తనకెదురు లేదని, తనమతస్థులకు సంతోషకరముగా తమదేవుడికి వాలాజాపేటలో ఒక గుడి కట్టించడమునకు యత్నముచేసి, దేశమంతా పాడుచేసి, తాలూకాలోవుండేకూలివాండ్లను పిలుపించి, కొందరికి భత్యముయిచ్చి, కొందరికి యివ్వక, వెట్టికిచేయించి, తన అధికారముచొప్పున గ్రామగ్రామమునకు గుడిపేరు బెట్టి దండగలు తీసి రూకలు చేర్చి, గుడి గట్టిస్తున్నాడు. తమ వుత్తరువులేకనే యీ గుడి కట్టించడమునకు ఆలస్యమైతే, యేమి విఘ్నమువచ్చునో అని, నెలదినములకు అయ్యే పని ఒకదినములో అయ్యేటట్టుగా అంత జాగ్రత పెట్టించి పని చేయిస్తున్నాడు. గనుక ఆ పనివాండ్ల సందడి యింతదూరమునకు వినవస్తున్నదని, ఆతురక మంత్రి తంటాగా చెప్పెను.

4. ఆ మాట నవాబు విని ఆశ్చర్యపడి, రాయజీని పిలుపించి, ఆ సంగతి యేమని అడుగగా, ఆ

హాయ్యే ఈ యేనుగను చూచి, తొలగి పోకుండా, తాము నవాబు శిఫాయీలమని గర్వించి, దాన్ని లక్ష్యపెట్టక, ఒక పక్కగా వచ్చేటప్పటికి, ఆయేనుగ ఆ వాకిటికి రెండు పక్కలా వుండే గోడలకు కొలిచి నట్టు సరిపోయెను.

4. అప్పుడు ఈ శిఫాయీలు ఆ సందులో యిరుక్కొని, వెనక తట్టుగోడ రాపిడిన్ని ముందరి తట్టు యేనుగ రాపిడిన్ని తగిలి, చర్మము కొట్టుకపోయి నలిగి దైవయత్నము వల్ల బ్రతికి తప్పించుకవచ్చి, నవాబుదగ్గెర నిలువబడి, సలాముజేసి, అయ్యా! ఈ వూరిలో యెవరో ఒక బిచ్చపుబ్రాహ్మణుడు వొక యేనుగను సంపాదించి, దేశములో భిక్షమెత్తిన రూకలంతా ఖర్చు చేసి, ఆ యేనుగను పెంచినాడు. మనయేనుగలలో ఒకటైనా ఆ యేనుగ యొక్క వొక కాలి దెబ్బకు నిలువలేదు. ఆ యేనుగను అనేకమంది జనులు నీళ్లు వాడుకొనే గుంటలకు తోలుకవచ్చి, వారిని తొక్కిస్తూ బాధ పెట్టుతూ వున్నాడు. మీా శిఫాయీల మైనటువంటి మమ్మును కూడా లక్ష్యపెట్టక, ఈలాగు తొందరపెడు

తున్నాడు. తమరు చూడండి అని, తను గాయము లను చూపించిరి.

5. అప్పుడు ఆ నవాబు కోపించి ఆ యేనుగను కాల్చుమని వుత్తరవుచేసెను. అంతట యిరువై నాలుగుమంది శిఫాయీలు తుపాకీలు బారుచేసుకొని, ఆ యేనుగను కట్టివుండే సత్రము వాకిటికి పోయ్యే వరకు, ఆ సత్యపూర్ణస్వాములవారు అనేకవాద్య ములలో వేదఘోషతో కూడా భిక్షవేళకు దేవ పూజ చేస్తూవుండిరి. అప్పట్లో వారి ప్రసాదము ఆ పేక్షించి వచ్చిన బ్రాహ్మణసంఘమంతా స్నాన ములు చేసి, సంధ్యలు తీర్చుకొని జపములు చేసు కొంటూ తదేకనిష్ఠతో వుండగా, ఆ సమయములో ఈ శిఫాయీలలో పన్నెండు మంది. వుత్తరపు తట్టు న్ను పన్నెండుమంది దక్షిణపు తట్టున్ను వుండి, యేక కాలములో ఆ యేనుగను తుపాకీలవేట్లు వేసి కొట్టిరి.

6. అప్పుడు అకస్మాత్తుగా ఆ యిరువైనాలుగు తుపాకీల ధ్వని విని, అక్కడవుండే బ్రాహ్మణులు కొందరు మూర్ఛబోయిరి. కొందరు కూలబడిరి. కొందరు కళవళపడిరి. ఆ స్వాములవారు కళ దప్పి,

కొంతసేపటికి తెప్పరిల్లి లేచి, ఆ బ్రాహ్మణులతో కూడా పడుతూ లేస్తూ వాకిటికి వచ్చేటప్పటికి, ఆ యేనుగ పడగొట్టబడ్డ మృతము వలెనే కూలి, కాళ్లు తన్నుకొంటూ, కొన వూపిరితో స్వాముల వారి ముఖము చూచి, హా అని అరిచి, ప్రాణములు విడిచెను. దాని శరీరమంతా రక్తప్రవాహమై యెర్రగా చూచేవారి కండ్లకు మిరిమిట్లు కొనేటట్టుగానున్ను, అతిభయంకరముగానున్ను వుండెను.

7. అంతట ఆ స్వాములవారు ఈషణత్రయము వదిలినవారైనప్పటికిన్ని, ఆ యేనుగను చూడలేక, ముఖమందు కాషాయము పెట్టుకొని, గోడు గోడున యేడ్చిరి. అటువెనుక బహు పరితాపమును బొంది, యింతపాపిష్టివూరిలో మనము భిక్షకు నిలవరాదని యెంచి, తన పరిభవముతో కూడా తక్షణమే బయిలువెళ్లి పొయ్యేటప్పుడు, కండ్లో నీళ్లు పెట్టుకొని, మా యేనుగను చంపించినవాడు నేటికి పదిహేను దినములలోగా ఈ ఫలమును అనుభవించునని పదిమంది వినేటట్టుగా చెప్పి తర్లి పోయెను.

8. అప్పుడు కొందరు పెద్దమనుష్యులు నవాబు దగ్గిరికి పోయి, ఈ సంగతి నవాబుతో చెప్పి, వారు

సామాన్యులు. కారు ; మహా పెద్దలు ; యిదిగాక సన్యాసులు , వారి మనస్సుకు దుఃఖము కలిగేటట్లు చేయడము ఈ సంస్థానమునకు మంచిది కాదని చెప్పగా, ఆ నవాబు భయపడి ప్రార్థించుకొని, తమమనుష్యులను ఆ సన్యాసిదగ్గిరికి పంపించి, మేము తెలియక చేస్తిమి, మీరు క్షమించ వలసినది; మీకు పది యేనుగులను యిస్తున్నాము; మీరు ఈ పూట యిక్కడ నిలిచి భిక్ష చేసుకొని ఆ యాసము తీర్చుకొని పోవచ్చునని, సందానము పెట్టగా, ఆ స్వాములవారు హరిహరీ; ముఖ్యప్రాణా, యెంత పాపపుమాట వింటిని; అయ్యయో ; యింకా యీ వూళ్లో వుండడమున్ను యీ దుష్టుడి యొక్క బహుమానమును అందడమున్నా ? యింతకంటె మహాపాతకము యేమి వున్నదని యీ నవాబు మనుష్యులతో ఒక మాట చెప్పిరి ?

9. యేమంటే, యీ తురకవాడు బ్రాహ్మణద్వేషి; మా యేనుగను చంపడము మాత్రమే కాకుండా మమ్ములనందరిని ఫిరంగి వాత పెట్టడమునకు యీ యుక్తి చేసినాడే కాని, మాయందు భక్తి కలిగినవాడు కాడు ; పదిహేను దినములలోగా దీని

ఫలము అతడికి అనుభవమైన వెనక, మీాకే తెలుస్తున్నదని చెప్పి పోయెను. అటువెనక యీా నవాబు యెనిమిది దినములకే వొళ్లంతా దోసపండు విరిసినట్టు విరిసి కుళ్లి చచ్చెను. యీా సంగతి తురకలందరు విని మిక్కిలి వ్యసనపడిరి.

దేవరమాకుల కథ.

1. వరకవిపూడి అనే గ్రామములో కన్యకల తాళ్లు అనే తాటిచెట్లతోపు బహుకాలము నుంచి దేవరమాకులని యెవ్వరున్ను నరకనందువల్ల, అంత రిక్షమంటేటట్టుగా బహు పొడుగున్ను, నిండా లావున్ను, కలిగి, వంకర లేక కదుళ్ల వలె చక్కగా పెరిగి వుండెను. ఆ తోపులో పుట్టలున్ను, బలుసుచెట్లున్ను, జెముళ్లున్ను, బలిసి, అందులో జనసంచారము లేనందువల్ల, తొండలున్ను, యెలుకలున్ను, పందికొక్కులున్ను, పాములున్ను, తేళ్లున్ను, చెదలున్ను, పురుగులున్ను, చీకటీగెలున్ను, గుడ్లగూబలున్ను, కాకులున్ను, గూళ్లు పెట్టుకొని, శాశ్వతము

గా వృద్ధిపొందుతూ, సకుటుంబముగా యెప్పుడున్ను, గీ; గా, అంటూ, చీకారణ్యము వలె జనులకు భయంకరముగా దృష్టికి వుండడము మాత్రమే కాకుండా, ఆ తోపులో వుండే కన్యక లనే దేవతలు అక్కడికి పోయిన జనులను చంపుతున్నారనే వదంతి కలిగి వుండుటచేత యెవరయినా ఆ చెట్లలో యేమి చోద్యములు వున్నవో చూతామని తలచుటకు గూడా, మనస్సుకు భయంకరమై వుండెను.

2. ఇట్లా వుండగా, నెల్లూరిలో దండులో వుండిన ఒకదొరగారికి, బంగళా కట్టించడమునకు తాటిమానులు కావలసి, కలక్టరుగారికి తెలియచేయగా, ఆయన తమ్మున యేవూరిలో యెన్ని మానులు అడుగుతారో అన్నిటికిన్ని ఆ వూరి పారుపత్యగాడికిన్ని, తలారికిన్ని తహశ్శీలుదారుడిద్వారా శలవుయిస్తున్నామని చెప్పిరి. అంతట ఆదండుదొరగారిమనుష్యులు కొన్ని వూళ్లల్లో తాటిమానులు వెతకి, చూచినంతల్లో, మాను చక్కగా వుంటే పేడు వుండేది లేదు ; పేడు వుంటే చేవ లేదు ; చేవ వుంటే లావు లేదు; లావువుంటే పొడుగు లేదు; యీప్రకారం అన్ని మానులు విడిచి, వెతుకుతూ రాగా, యీవరకవిపూ